మహబూబ్‌నగర్
వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

# దైవాన్ని లెక్కచేయని రియల్టర్

- నందీశ్వరుల విగ్రహాల కూల్చివేత
- భూంధాంలో రియల్టర్ నిర్వహాకం
- అమిస్తాపూర్‌లో అడ్డుకున్న గ్రామస్తులు, పరిస్థితి ఉద్రిక్తం
- రంగంలోకి దిగిన అధికారులు, ప్రజాప్రతినిధులు





నందీశ్వరుల విగ్రహాలకు సూటిగా పునాది తవ్విన దృశ్యం

**భూత్పూర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** శతాబ్దాల కాలంనాటి నందీశ్వరుల విగ్రహాలను భూంధాంలో గుట్టుచప్పుడు కాకుండా రియల్టర్లు తమ స్వప్రయోజనాల కోసం కూల్చివేశారు. భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని అమిస్తాపూర్‌లో సోమవారం ఈ సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే అమిస్తాపూర్‌కు సమీపంలో మహబూబ్‌నగర్ రోడ్ సాక్షి గణపతి ఆలయం పక్కన ఉన్న సర్వే నెంబర్ 52లోని ఆరెకరాల ఆరు గుంటలు అమిస్తాపూర్‌కు చెందిన ఎండి యాసిన్,ఎండి జహంగీర్, ఖాజాపాషా, ఎండి గౌస్, జుబేదాబేగంల పేరిట ఉంది. సదరు భూమిని భూ యజమానులు తవ్వుతుండగా సాక్షి గణపతి విగ్రహం బయలు పడింది. ఇది గమనించిన భూ యజమానులు సాక్షి గణపతి ఆలయం కోసం ఆరు గుంటల్ని 2000లో దానంగా ఇచ్చారు. ఈ ఆరు గుంటల్ని సాక్షి గణపతి పేరిట రిజిష్టర్ చేయించారు కూడా దేవుడి కోసం ఇచ్చిన భూమిలో గణపతి భూమి నుంచి బయలుపడిన స్థలంలో గ్రామస్తులు విరాళాలు సేకరించి అక్కడే గణపతి ఆలయాన్ని నిర్మించి సాక్షి గణపతిగా నామకరణం చేశారు. అప్పటినుంచి సాక్షి గణపతి, జ్ఞానసరస్వతీదేవి దేవిలు గ్రామస్థులు, భక్తులచే నిత్యపూజలందుకుంటున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఈ నలుగురు భూయజమానులు తమ భూమి ఆరెకరాలను తమ అవసరం నిమిత్తం ఇతరులకు విక్రయించారు. అదివరకు గ్రామపంచాయతీగా ఉన్న అమిస్తాపూర్ మున్సిపాలిటీగా మారడంతో మహబూబ్‌నగర్ రోడ్, జాతీయ రహదారికి ఇరువైపుల భూముల ధరలకు రెక్కలోచ్చాయి. ఇదివరకు ఎకరాకు వేలు పలికే చోట లక్షలు పలుకుతుండడంతో రియలస్టర్ల పంట పండినట్టయింది. మహబూబ్‌నగర్ రోడ్‌కు ఆనుకుని సాక్షిగణపతి ఆలయం పక్కనే ఈ భూమి ఉండడంతో ఎకరాకు అధిక ధరలుండడంతో రియలస్టరు రంగంలోకి దిగి భూమిని ప్లాట్లుగా మార్చేందుకు రంగం సిద్దం చేసుకున్నారు. ఈ క్రమంలో శతాబ్దాల కాలం నాటి విగ్రహాలను సైతం కూల్చేందుకు సిద్దమయ్యారు. శిథిలావస్థలో పాతబడి ఉన్న నందీశ్వరుల గుడిని నేలమట్టం చేసేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. దీనిపై అమిస్తాపూర్ పట్టణ ప్రజలు, భక్తులు అడ్డుపడగా అదును చూసి ఆదివారం సాయంత్రం నందీశ్వరుల పాత గుడిని నేలమట్టం చేశారు. గుడికి నేరుగా జేసీబీతో పునాది నిర్మించేందుకు గుంతలు తవ్వారు. ఇది గమనించిన అమిస్తాపూర్ వాసులు జేసీబీని అడ్డుకుని నిరసన తెలిపారు. సదరు కాంట్రాక్టరైన బిల్డర్ ఇందులో నా తప్పేమిలేదు.. భూ యజమాని చెప్పినట్టు చేస్తున్నానని అక్కడి నుంచి తప్పుకున్నాడు. ఇక్కడ పరిస్థితి కొంత ఉద్రిక్తంగా మారడంతో విషయం తెల్సుకున్న మున్సిపల్ చైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ బోరెల్లి రాజశేఖర్, తహసిల్దార్ చెన్నకిష్టన్న,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సత్యం,భూత్పూర్ శివాలయం ధర్మకర్త సత్తూరు అశోక్‌గౌడ్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సద్దుమణిగేలా చేశారు. నందీశ్వరుల విగ్రహాలను యథాస్థానంలో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలను సంబంధించినంత వరకు స్థలాన్ని విడిచిపెట్టి (వదిలి) మిగిలిన స్థలంలో ప్లాట్లు చేయాలని సదరు బిల్డర్‌కు సూచించారు. నందీశ్వరుల విగ్రహాల భూమిని సదరు భూయజమానిచే ధ్వంసం కాకుండా చూడాలని తహసిల్దార్ చెన్నకిష్టన్న, పోలీస్ సీఐ రజితారెడ్డిలకు ఆలయ కమిటీ చైర్మన్ బోరెల్లి రాజశేఖర్, భక్తులు, గ్రామస్తులు వేర్వేరుగా అభ్యర్థనలు సమర్పించారు.







నందీశ్వరుని పునఃప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

### నందీశ్వరుల ఆలయం కోసం స్థలం కేటాయించాలి..



నందీశ్వరుల విగ్రహాలను కాపాడుకుంటాం.. నందీశ్వరుల ఆలయ కోసం స్థలం కేటాయించేంత వరకు తాము ఉద్యమిస్తామని సాక్షి గణపతి ఆలయ కమిటీ చైర్మన్ బోరెల్లి రాజశేఖర్ స్పష్టం చేశారు. బిల్డర్ ఎవ్వరూ లేనిది చూసి పాతబడిన నందీశ్వరుల గుడిని కూల్చేందుకు ప్రయత్నించారని,ఇది సహించరాని నేరమని,మానవత్వంతో విగ్రహాలతో ఉన్న శిథిలావస్థలో ఉన్న గుడిని పునర్మించేందుకు స్థలం కేటాయించాలని ఆయన కోరారు.

**- సాక్షి గణపతి ఆలయ కమిటీ చైర్మన్ బోరెల్లి రాజశేఖర్**

### విగ్రహాలున్న ప్రదేశాన్ని వదిలి ప్లాట్లు ఏర్పాటు చేసుకోవాలి..



నందీశ్వరుల విగ్రహాలు ఉన్న చోట స్థలాన్ని వదిలిపెట్టి పక్క నుంచి ప్లాట్లు చేసుకోవాలని సదరు బిల్డర్‌కు భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్ సూచించారు. సమస్యను జఠిలం చేసుకోకుండా రియలస్టర్లు, బిల్డర్లు సాధ్యమైనంతవరకు పరిష్కరించుకోవాలని సూచించారు. ఇక్కడ గణపతి విగ్రహంతో పాటు నందీశ్వరులు కొలువుధీరి ఉన్నారు కాబట్టి గతంలో శతాబ్దాల కాలం నాడు ఇక్కడ ఆలయాలు,ప్రజలున్నట్లు ఆనవాలు ప్రస్తుటంగా గోచరిస్తున్నాయని చెప్పారు.

**- భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్**

# గురుకులాల ద్వారా నాణ్యమైన విద్య

## - జడ్పీ ఛైర్‌పర్సన్ పద్మావతి బంగారయ్య



పాఠశాల ఆవరణను పరిశీలిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్

**తెల్కపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమంలో భాగంగా తెల్కపల్లి మండలంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల, రాకొండలోని కెజిబివి పాఠశాలను సందర్శించారు. ఈసందర్బంగా జడ్పీ ఛైర్‌పర్సన్ భోజనశాల, తరగతి గదులు, టాయిలెట్స్, పాఠశాల ఆవరణ తిరిగి పరిశీలించారు. తరగతి గదులను, భోజనశాలను ప్రతిరోజు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించాలని సర్పంచ్‌కు తెలియజేశారు. ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని మీ భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగడానికి కృషి చేయాలన్నారు. మీ తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఉన్నతస్థాయిలో పిల్లలు స్థిరపడాలని కలలు కంటారని వారి కలలు నిజం చేయడానికి మీరు బాగా చదువుకుని జీవితంలో ఉన్నతంగా ఎదగాలన్నారు. విద్యార్థులకు మంచి విద్యతో పాటు నాణ్యమైన, పుష్టికరమైన ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. పాఠశాల సిబ్బంది విద్యార్థులను తమ సొంత పిల్లల్లాగా భావించి విద్యబోధనతో పాటు ఆహారం, ఆరోగ్యం విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కొమ్ము మధు, రైతుబంధు అధ్యక్షుడు మాధవరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్ మోహన్, ఎంపిటిసిలు, ఎంపిడిఓ చెన్నమ్మ, ప్రిన్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ పద్మజారాణి

**నారాయణపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పద్మజారాణి అధికారులను సూచించారు. సోమవారం ప్రజావాణి హాల్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పద్మజారాణి ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఫిర్యాదుదారుల నుండి స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదులు మొత్తం 28 ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

# ప్రజల పక్షాన పోరాటం చేయడమే మా లక్ష్యం

## -వైఎస్ఆర్‌పి పార్టీ తెలంగాణ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



దేవరకద్రకు చేరుకున్న షర్మిల పాదయాత్ర

**దేవరకద్ర, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** ప్రజల పక్షాన పోరాటం చేయడమే నాలక్ష్యం అంటూ ఇన్నేళ్లుగా తెలంగాణ ప్రజలను మోసం చేసింది చాలదా కెసిఆర్ అంటూ వైఎస్ఆర్‌సిపి పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ప్రజాప్రస్థాన పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 150 రోజులు 2 వేల కి.మీ. కొనసాగుతున్న సందర్భంగా 150వ రోజు దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల, వెంకంపల్లి, వెంకటగిరి గ్రామాలలో ప్రజాప్రస్థాన పాదయాత్రలో పాల్గొని పంట పొలాల దగ్గర రైతుల వద్ద, ప్రజల వద్ద మాట్లాడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను మోసం చేసి మభ్యపెడుతున్న వ్యక్తి కెసిఆర్ అని ఇప్పటివరకు నిరుద్యోగ భృతి లేదని, రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయలేదని, ఊరించి ఊరించి పదివేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చారన్నారు. మిగతా నిరుద్యోగుల పరిస్థితేంటని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లారా ఇప్పటికైనా గమనించి మా తండ్రి రాజశేఖర్‌రెడ్డి ప్రజల కోసం, రైతుల కోసం రైతుల రుణమాఫీ కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన వ్యక్తి మా నాన్న అని వారన్నారు. ఇప్పుడు రానున్న ఎన్నికలలో ఓటు హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని ఓటుహక్కు ఒక ఆయుధం లాంటిదని దాన్ని ఎవరు కూడా నిర్లక్ష్యం చేయరాదని, సరైన వ్యక్తులకు వేసి గెలిపించాలని మీ ఆశీస్సులతో నన్ను గెలిపిస్తే మా నాన్న చేసిన పాలనను నేనే కొనసాగిస్తానని వారు తెలియజేశారు.

# రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాల వైపు దేశం చూస్తున్నది

## - రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్



పిల్లలమర్రి కూడలిని ప్రారంభిస్తున్న మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, సంతోష్‌కుమార్



మొక్కను నాటుతున్న మంత్రులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** దేశం యావత్తు రాష్ట్రం వైపు చూస్తున్నదని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ వద్ద రూ. 30 లక్షల వ్యయంతో అభివృద్ధి పరిచిన పిల్లలమర్రి కూడలిని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త, ఎంపి జోగినిపల్లి సంతోష్‌కుమార్‌లతో కలిసి ప్రారంభించారు. అనంతరం దగ్గరలోనే ఉన్న ఆసియా ఖండంలోనే రెండవదైన పిల్లలమర్రి వృక్షాన్ని సందర్శించారు. ఈ సందర్బంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన తెలంగాణకు హరితహారం దేశానికి ఆదర్శంగా నిలిచిందని, అప్పటి నుండే రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నాయని అన్నారు. ఈ మంచి కార్యంలో ప్రభుత్వం మాత్రమే కాకుండా ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాలన్న ఉద్దేశంతో పుట్టినరోజు, పెళ్లిరోజు తదితర ముఖ్యమైన తేదీలలో మొక్కలు నాటే విధంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త, రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్‌కుమార్ ప్రతి ఒక్కరు మొక్కలు నాటేలా ప్రజలలో సామాజిక స్పృహ కల్పిస్తున్నారని అన్నారు. వివిధ కారణాల వల్ల పిల్లలమర్రి వృక్షం చనిపోయే దశకు రాగా జిల్లా కలెక్టర్లు, అటవిశాఖ తదితర శాఖల సహకారంతో పిల్లలమర్రి మహా వృక్షానికి పునర్జీవం పోయడం జరిగిందని అన్నారు. జిల్లాలో గత సంవత్సరం రెండు కోట్ల విత్తన బంతులను తయారు చేసి డ్రోన్ కెమెరా ద్వారా గుట్టలు, కొండలలో, బంజరు భూములలో చల్లించడం జరిగిందని, అంతేకాక విత్తన బంతులతో అతిపెద్ద వాక్యాన్ని రూపొందించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించామని, ఈ సంవత్సరం కూడా విత్తన బంతులు తయారు చేసి చల్లుతున్నామని తెలిపారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త ఎంపి జోగినిపల్లి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ పిల్లలమర్రిని మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు సొంత పిల్లలలాగా చూసుకుంటున్నారని, ఇందుకు కృషి చేస్తున్న జిల్లా యంత్రాంగాన్ని, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను ఆయన అభినందించారు. వివిధ కారణాల వల్ల పూర్తిగా పాడైపోయే దశకు చేరుకున్న పిల్లలమర్రి వృక్షానికి సెలైన్లు ఎక్కించి బ్రతికించడమే కాక, ప్రతి వేరును అభివృద్ధి చేస్తున్న అధికార యంత్రాంగం అభినందనీయమని అన్నారు. పిల్లలమర్రి అభివృద్ధి కోసం తనవంతు సహాయంగా రూ. 2 కోట్లు ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, జిల్లా ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లు, రాష్ట్ర క్రీడ అధికార సంస్థ అధ్యక్షులు అల్లిపురం వెంకటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ ఇంతియాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, జిల్లా రైతుబంధు అధ్యక్షులు గోపాల్ యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటి ఛైర్మన్ అబ్దుల్ రహమాన్, డిసిసిబి ఉపాధ్యక్షులు కోరమోని వెంకటయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్, అటవిశాఖ అధికారి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్,జిల్లా పర్యాటక శాఖ అధికారి యు. వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# వెల్టూరు గ్రామస్థులకు బీజేపీ సంపూర్ణ మద్దతు

## - రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి



దీక్షలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్‌రెడ్డి

**పెద్దమందడి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** వెల్టూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గత కొన్ని రోజులుగా వెల్టూరు మరియు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు న్యాయమైనవని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వెల్టూరును మండలంగా ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం వెల్టూరు దగ్గర చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం ప్రకటించారు. దీక్ష శిబిరానికి బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఉన్న సమయంలో 2016 లో 123 రోజులు గ్రామస్థులు ఇలాగే నిరాహార దీక్షలు చేస్తున్న సమయంలో నిరంజన్ రెడ్డి వెల్టూరు దీక్ష శిబిరాన్ని సందర్శించి మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారని ఆ హామీని మంత్రి నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చిన్న మండలాల ఏర్పాటు తో పరిపాలన సౌలభ్యంతో పాటు అభివృద్ధి కూడా జరుగుతున్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాలు, కొత్త మండలాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రానుందని తమ పార్టీ తప్పకుండా వెల్టూరు ను మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల సాధన సమితి జేఏసీ నాయకులు ఎస్.రమేష్, మాజీ సర్పంచ్ బోచంద్రయ్య, తెలుగు వెంకటయ్య, ప్రేమ్ సాగర్, డి.శేఖర్, కుమ్మరి సురేష్, యాదయ్య, బాలరాజు, కృష్ణా రెడ్డి, ఆర్.శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ కుమార్, తిరుపతయ్య, అశోక్, మోహన్ రెడ్డి, రమేష్, ధర్మేంధర్ సాగర్, నారాయణ, రాజు, సురేష్, రాజా గౌడ్, వెంకటేష్, రమేష్, సతీష్, నరసింహా, కురుమయ్య, ఆంజనేయులు, శ్రీనివాసులు, చాకలి రాజు, ఖాజారామ్, శ్రీనివాస్ రెడ్డి, పీటర్ కురుమన్న ఉన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని 9వ వార్డు సంజాపూర్, 13వ వార్డు గాంధీనగర్‌లో అంతర్గత మురుగు కాల్వల నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం శంకుస్థాపన చేసి పనులను చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మురుగునీటి కాల్వలు సరిగ్గా లేనందున రోడ్లపై మురుగు నీరు ప్రవహిస్తు దుర్గంధం వెదజల్లుతుండటంతో, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రూ.15లక్షలతో యుజిడి డ్రైన్ నిర్మాణం చేయిస్తున్నామని తెలిపారు. అదే విధంగా 22వ వార్డులో సిల్వర్‌జూబ్లీ క్లబ్ ప్రక్కన చేపడుతున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కౌన్సిలర్ బోజిరెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, కౌన్సిలర్లు తలసాని సౌజన్య, గోరటి శ్రీను, ఏజాస్, నాయకులు రాంరెడ్డి, బావండ్ల మధు, నూనె శ్రీనివాస్, మదనమురళి, రామకృష్ణ, ఏఈ శివ, కృష్ణ కాలనీ వాసులు ఉన్నారు.

# అట్టహాసంగా పాలమూరులో చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభం





క్యార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపి, ఎమ్మెల్యేలు, సాట్, మైనార్టీ కార్పొరేషన్ల చైర్మన్లు, నటి కృతిశెట్టి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెం బర్ 12, ప్రభాతవార్త :** పాలమూరు పట్టణంలో సోమవారం అట్టహాసంగా చెన్నై షాపింగ్ మా ల్ ఆరంభమైంది. షాపింగ్ మాల్ ను ఎంపి సంతోష్‌కువర్ ప్రారంభించారు. వర్ధమాన నటి కృతిశెట్టి జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ టీం మిని యాక్టర్ నరేష్, బుల్లెట్ భాస్కర్, పాలమూరు వాసి త్సునామి సుధాకర్‌లు పాల్గొని అందర్ని అంబురపరిచాడు. నగరం నడిబొడ్డున టౌన్‌హాల్‌కు ఎదురుగా పాత హనుమాన్ థియేటర్ స్థానంలో అత్యంత ఆధునికంగా ఈ షాపింగ్ మాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి శ్రీనివా స్‌గౌడ్, ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మారెడ్డి, సాట్ చైర్మన్ అల్లీపూర్ వెంక టేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్, మున్సిపల్ చైర్మన్ కొరమోని నర్సింహులు, వైస్ చైర్మన్ గణేష్‌తో పాటు పలువురు స్థానిక నేతలు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. వెనకబడిన పాలమూరు జిల్లా కేంద్రంలో ఇటువంటి ఆధునిక షాపింగ్ మాల్ ఏర్పాటు చేయడం ముదావాహమన్నారు. మహబూబ్‌నగర్ అభివృద్ధి చెందుతోందనటానికి ఇటువంటి షాపింగ్ మాల్స్ రావడమేనని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ స్పష్టం చేశారు. షాపింగ్ మాల్ నిర్వహకులు ఆయన అభినందించారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



ప్రజావాణిలో ప్రజల నుండి వినతులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

**గద్వాల సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** ప్రజావాణి ద్వారా రైతులు, ప్రజల నుండి వచ్చే భూ సమస్యలు, ఇతర రకాల సమస్యలను ఆయా శాఖల అధికారులు, తహాశీల్దార్లు వెంటనే పరిష్కంచాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ హాలునుండి అన్ని మండలాల తహాశీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ. ధరణి, టియం 33లో పరిష్కరించాల్సిన సమస్యలను మిస్సింగ్ పేర్లు, విస్తీరణం మిస్సింగ్ సర్వే నెంబర్లు, ఖాత మార్పిడీ సంబంధించి చాల వరకు పెండింగ్‌లో ఉన్నాయని రిజెక్ట్ చేయకుండా పెండింగ్ ఉన్న వాటిని వారంలోగా పహాణీ, ఆర్ఓఆర్‌లను చెక్‌చేసి వెంటనే పరిష్కరించాలని తహాశీల్దార్‌లను ఆదేశించారు.మండలాలలో పేరు మిస్సింగ్, సర్వేనెంబర్లు, గుర్తించాలని హెచ్ఆర్‌సి రిపోర్టు, కోర్టు కేసులు లోకాయుక్త సమస్యలను త్వరగా పూర్తి చేసి పంపించాలని తహాశీల్దార్లను ఆదేశించారు. ప్రజావాణిలో 56 పిర్యాదులు రాగా 45 భూసమస్యలు, 11 ఆసరా పింఛన్లు ఇతర సమస్యలు వచ్చాయని వాటిని సంబందిత శాఖల అధికారులకు పంపించి పరిష్కరాం అయ్యేలా చూస్తానని పిర్యాదులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. అదేవిధంగా జిల్లాలో 16,17,18 జరిగే తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని పట్టణంలోని వైఎస్ఆర్ చౌరస్తా నుండి మార్కెట్ యార్డు వరకు ర్యాలీ నిర్వహించబడుతుందని అక్కడే బోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా వడ్డేపల్లి మండలం శాంతినగర్ అంబేద్కర్ చౌక్‌నుండి ర్యాలీ ఉంటుందని మండలాల వారిగా బస్సులు ఏర్పాటు చేసి ప్రజలను తరలించి ర్యాలీలో పాల్గొనే విధంగా చూడాలని ఆదేశించారు. 17న ఉదయం ఫెరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పథకాల ఆవిష్కరణ ఉంటుందని అదే రోజు హైదరాబాద్‌లో జరిగే ముఖ్యమంత్రి సమావేశానికి జిల్లా నుండి అధికారులు,ప్రజాప్రతినిధులు సిబ్బందిని తీసుకెళ్లెందుకు బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి బస్సుకు లైసన్ అధికారులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాక 18 సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రాములు, ఆయా శాఖల ఉన్నాతాధికారులు పాల్గొన్నారు.

## వాల్మీకి జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి..

### - వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో తిరిగి పునరుద్ధరించాలి..

### - అసెంబ్లీలో వాల్మీకి బోయలకు బోయ బంధు ప్రకటించాలి..

**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో ఒక ప్రకటనలో తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు మాట్లాడుతూ ఇప్పుడు నడుస్తున్న అసెంబ్లీ సమావేశాల్లో వాల్మీకి బోయలను ఎస్టీ రిజర్వేషన్ లో చేరుస్తానని మాట ఇచ్చాడు కేసీఆర్ మాట ప్రకారం అసెంబ్లీలో మరోసారి చర్చించి చర్చించి ఎస్టీ రిజర్వేషన్ బిల్లును కేంద్రానికి పంపాలని అన్నారు. ఆదికవి శ్రీవాల్మీకి మహర్షి జయంతి రోజును ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ వాల్మీకి సంఘం డిమాండ్ చేసింది. వాల్మీకి రామాయణ మహాకావ్యాన్ని రచించి రామాయణ గొప్పతనాన్ని ప్రపంచ నలుమూలల తెలిసేలా చేసిన మహా ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి రోజును సెలవు దినంగా లేకపోవడం బాధాకరమని అన్నారు. ఇదే విషయమై గతంలో నుంచి తెలంగాణ లోని వాల్మీకి బోయలు అనేక సార్లు రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినా ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో హర్యానా, ఢిల్లీ, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక మరో 5 రాష్ట్రాల్లో వాల్మీకి జయంతి ని సెలవు దినంగా ప్రకటించారని వారు గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వాల్మీకి మహర్షి జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించి రాష్ట్రంలోని 6లక్షల వాల్మీకి బోయల కోరికను నెరవేర్చాలని ఆయన కోరారు.



మండ్ల దేవన్న నాయుడు

## కాంగ్రెస్ యువ నాయకుల ముందస్తు అరెస్టు..

**ఖిల్లాఘనపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** ఛలో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా సోమవారం మండల పరిధిలోని కాంగ్రెస్ యువజన నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను అడ్డుకుంటుండడంతో పోలీసులు ముందస్తు అరెస్టు చేస్తున్నారని కాంగ్రెస్ యువ నాయకులు పొలిశెట్టి ప్రతాప్ తెలిపారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ విధానాలను తీసుకెళ్తామని అన్నారు. రాబోయే రోజుల్లో టీఆర్ఎస్ పార్టీ కి ప్రజా క్షేత్రంలో బంగపాటు తప్పదని అన్నారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువనాయకులు లింగస్వామి, అజీమ్, రవి, తదితరు పాల్గొన్నారు.



పోలీసుల అదుపులో ఉన్న కాంగ్రెస్ నాయకులు

## అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి..

### - అమరచింత మున్సిపాలిటీ నూతన కమిషనర్ మహ్మద్‌ఖాజా

**అమరచింత, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా సహకరించాలని అమరచింత మున్సిపాలిటీ కమిషనర్ మహ్మద్‌ఖాజా అన్నారు. సోమవారం అమరచింత మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అమరచింత మున్సిపాలిటీలో వనరుల ఆదాయం ద్వారా మున్సిపాలిటీ అభివృద్ధి కి కృషి చేస్తానని ఆయన అన్నారు. అలాగే మున్సిపల్ కేంద్రంలో పందుల బెడద ఎక్కువగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పందుల పెంపకందారులతో మాట్లాడి పందులను తొలగిస్తామని ఆయన చెప్పారు. అనంతరం నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ వి.మంగమ్మ, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.



మహ్మద్‌ఖాజా

## వికలాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ల ఐడెంటిఫికేషన్ క్యాంపు

**అచ్చంపేట అర్బన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** వికలాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ల కొరకు ఐడెంటిఫికేషన్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని నాగర్‌కర్నూల్ జిల్లా వికలాంగుల విజిలెన్స్ మానిటరింగ్ కమిటి జిల్లా సభ్యుడు రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాగర్‌కర్నూల్ జిల్లా వికలాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 15-09-2022 గురువారం అచ్చంపేట మండలంలోని రంగాపూర్ గ్రామ రైతు వేదికలో ఉదయం 10 గం.లకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జిల్లా వికలాంగుల సంక్షేమశాఖ అధికారి వెంకటలక్ష్మి తదితరులు హాజరవుతారని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సంబంధించిన వికలాంగులు ఈ ఐడెంటిఫికేషన్ క్యాంపుకు హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ క్యాంపుకు హాజరయ్యే వికలాంగులకు 80 శాతం వికలత్వం కలిగి 16 సంవత్సరాల పైబడిన వారు రావాలన్నారు. క్యాంపుకు అటెండ్ అయ్యే వికలాంగులు సదరన్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, కులం, ఆదాయం సర్టిఫికెట్లు, తెల్లరేషన్ కార్డు జిరాక్స్‌తో పాటు రెండు పాస్‌ఫొటోలతో హాజరు కావాలని సూచించారు.

## ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన అదనపు కలెక్టర్

**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. మోతిలాల్ జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమం ద్వారా లబ్దిదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా (35) ఫిర్యాదులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. అదనపు కలెక్టర్ మోతిలాల్, పిడి డిఆర్‌డిఎ నరసింహారావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్‌రెడ్డి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

## గణనాథుడి వద్ద అన్నదానం...

**వంగూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** వంగూరు మండల కేంద్రంలో వినాయన నవరాత్రుల సందర్భంగా ముదిరాజ్ కాలనీలో ప్రతిష్టించిన గణనాథుడి వద్ద సోమవారం ముదిరాజ్ యువకులు, నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. 9 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి సోమవారం నిమజ్జనానికి తరలిస్తున్న సందర్భంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో శివ, శంకర్, మహేష్, నిర్వాహకులు పాల్గొన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

## పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం..

### - సీపీఎం మండల కార్యదర్శి జీఎస్.గోపి.

**అమరచింత,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** ఇండ్లులేని పేదలకు ప్రభుత్వం పట్టాలిచ్చి 25 ఏండ్లు గడుస్తున్న హద్దులు చూపకుండా పాలక ప్రభుత్వాలు, అధికారులు, పేదలను మోసం చేస్తున్నాయని పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని సీపీఎం మండల కార్యదర్శి జీఎస్.గోపి అన్నారు. పట్టాలు పొందిన లబ్దిదారుల పోరాటాం దుంపాయికుంట సర్వే నెం.586-87 ప్రభుత్వ భూమిలో ముళ్ల పొదలను తొలగించి చదను చేసి గుడిసెలు వేసుకొని అక్కడే ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టాలు పొందిన లబ్దిదారులకు స్థలం చూపాలని 7రోజులుగా ఆందోళన చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం బాధాకరమని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేదలకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బి.వెంకటేష్, ఆర్ఎన్ రమేష్, ఎస్.అజయ్, బుచ్చన్న లతో పాటు లబ్దిదారులు పాల్గొన్నారు.



అమరచింతలో కొనసాగుతున్న గుడిసెల పోరాటం

# యూత్ కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

**మక్తల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** రాష్ట్రంలో నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, అదేవిధంగా విఆర్ఏ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, శివసేనరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులను పోలీసు ముందస్తు అరెస్టులు చేసి నారాయణపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల రవిందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ మాట తప్పారన్నారు. గత 50 రోజులుగా రాష్ట్రంలో విఆర్ఎలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. విఆర్ఎలు మనోవేదనకు గురవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. సోమవారం నిరుద్యోగులకు, విఆర్ఎల సమ్మెకు మద్దతుగా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని ఖండించారు. ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూ నోటిఫికేషన్లు జారీ చేయాలని, న్యాయబద్ధమైన విఆర్ఎల సమస్యలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ ఎండి సలీం, యూత్ కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు యూసుఫ్ తాజ్, పూరి భీం ప్రకాష్, యూత్ కాంగ్రెస్ నాయకులు అచల్‌రెడ్డి, విజయ్, కమ్మరి రవికుమార్‌చారి, శ్రీనివాస్, నరేష్, రాజు, తాయప్ప తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

## ఉమ్మడి జిల్లాకు మైనార్టీ కార్పొరేషన్ పదవి దక్కడం హర్షణీయం

**వంగూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన మొహమ్మద్ ఇంతియాజ్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం హర్షణీయమని వంగూరు మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ చాంబర్‌లో మొహమ్మద్ ఇంతియాజ్‌ను వంగూరు మండల మైనార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యత ఎంతో ఉందని, మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు మైనార్టీ కార్పొరేషన్ పదవి అప్పగించినందుకు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు హామీద్, జిల్లా నాయకులు లాలుయాదవ్, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్, మండల మైనార్టీ అధ్యక్షులు జానిపాషా, నాయకులు సయ్యద్, నిజామొద్దిన్, మొహమ్మద్ సుల్తాన్, అహ్మెద్, సయ్యద్ అజీం తదితరులు ఉన్నారు.



మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## తొలగించిన రేషన్ లబ్దిదారులను నమోదు చేయాలని వినతి

### - ఎంపిటిసి ఆర్. రమేష్

**తెల్కపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** రేషన్ కార్డులలో అర్హులైన లబ్దిదారులను తొలగించారని వెంటనే వారిని నమోదు చేయాలని కోరుతూ సోమవారం తెల్కపల్లి ఎంపిటిసి రెడ్డపాకుల రమేష్ తహసిల్దార్ కొమ్ము తబితారాణికి వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ లబ్ది దారులకు ఎటువంటి సమాచారం లేకుండా రేషన్ కార్డులో వారి పేర్లను తొలగించడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. తొలగించిన లబ్దిదారులు కాయకష్టం చేసుకుంటూ కూలీలుగా ఉన్నారని వారిని తొలగించడం ఏమిటని వారు ఈ సందర్భంగా అన్నారు. అదేవిధంగా కొంతమంది చిల్లర వ్యాపారస్తులు రేషన్ బియ్యాన్ని లబ్దిదారుల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరలకు ఇతర ప్రాంతాలకు తరలించి వ్యాపారం చేస్తున్నారని వారిపై కఠినంగా చర్యలు తీసుకుని అటువంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని తహసిల్దార్‌ను కోరారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కొమ్ము తబితారాణి మాట్లాడుతూ పేర్ల తొలగింపుపై అధికారులకు నివేదిస్తామని, అక్రమ బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటానని ఎంపిటిసికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిటిసితో పాటు రేషన్ కార్డుల్లో పేర్లు కోల్పోయిన బాధిత లబ్దిదారులు ఉన్నారు.



తహసిల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న ఎంపిటిసి, పేర్లు కోల్పోయిన లబ్దిదారులు

## దివ్యాంగులకు ఐదు-శాతం రాజకీయ రిజర్వేషన్ కొరకు అసెంబ్లీలో తీర్మాణం చేయాలి

### - వికలాంగుల రాజ్యాధికార ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బిజ్వార్ నగేష్‌గౌడ్

**మక్తల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో దివ్యాంగుల కొరకు ఐదుశాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మాణం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. అదేవిదంగా 2016లో వికలాంగుల కొరకు తీసుకొచ్చినటువంటి చట్టం ఎక్కడ అమలు కావడం లేదు. దివ్యాంగులపై భౌతికమైన దాడులు, అత్యాచారాలు జరుగుతున్న ఎవరు పట్టించుకోవడం లేదు. మాకు రావాల్సిన రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు రావట్లేదని వికలాంగుల రాజ్యాధికార ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బిజ్వార్ నగేష్‌గౌడ్ అన్నారు. 2016 వికలాంగుల హక్కుల చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయుటకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వీటిపై అవగాహన కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. నేడు ఎంతోమంది వికలాంగులు ఉద్యోగాలు, ఉపాధి లేక జీవనం గడవడం చాలా భారంగా మారింది. కావున దళితులకు ఇచ్చినట్లుగానే దివ్యాంగులకు కూడా దివ్యాంగ బంధు రూ. 10 లక్షలు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కోరారు. అదేవిధంగా డబుల్ బెడ్‌రూం ఇండ్లు ప్రతి దివ్యాంగునికి ఇవ్వాలని అదేవిధంగా దివ్యాంగులకు ఇచ్చే వివాహ ప్రోత్సాహాన్ని 5 లక్షలకు పెంచాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి తక్షణమే మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో తిరుపతయ్య, రామలింగప్ప, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజ్వార్ నగేష్‌గౌడ్

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన బాలత్రిపురసుందరి

**రాజాపూర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** నర్సింగ్ తండా గ్రామ పంచాయతీ ఇబ్రహీంపల్లిలో దేవల్లి రాజు (50) సోమవారం మధ్యాహ్నం 3 గం.లకు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బాల త్రిపుర సుందరి ఆర్థిక సాయం 5 వేల ఆర్థికసాయం అందజేశా రు. కార్యక్రమంలో ఓబిసి మండల ఉపాధ్యక్షుడు ఆర్. యాద య్య, కొమ్ము చెన్నమ్మ, దేవల్లి జంగయ్య, మల్లెపాగ చెన్నయ్య, మ్యాదరి జంగయ్య, డ్రైవర్ చెన్నయ్య, మొగిలి అంజయ్య, మొగిలి సత్తయ్య, చాపల జంగయ్య, మొగిలి వెంకటయ్య, మల్లెపాగ యాదయ్య, దేవల్లి నర్సింలు, మొగిలి ఆకాష్, మల్లెపాగ తరుణ్, భీమేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## వెంచర్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని వినతి..

**వెల్దండ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్-చెర్కూర్ గ్రామానికి వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన వెంచర్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తుంగలొ తొక్కారని చెర్కూర్ గ్రామానికి చెందిన నాయకులు చెర్క రాజశేఖర్ పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆర్ఐ శంకర్‌కు రాజశేఖర్ చెరువు అక్రమాలపై లిచత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఎఫ్‌టీఎల్ ప్రకారం ఈదుల చెరువు ప్రక్కన వెంచర్ ఏర్పాటు జరగలేదని, చెరువుపైననే రైతులతో పాటు పలువురు ఆధారపడి ఉన్నారని, వెంచర్ ఏర్పాటుతో పలువురు జీవనాధారం కోల్పోయారన్నారు. వెంచర్‌కు ఏర్పాటు చేసిన ప్రహరిగోడను తొలగించాలని కోరారు.



ఆర్ఐ శంకర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

## డీ-8 కాల్వ పనులను పరిశీలించిన టీఆర్ఎస్ నాయకులు

**గోపాల్‌పేట,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండలం సాకలిపల్లి సమీపంలో ఉన్న కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డి-8 కాల్వ మరమ్మత్తులను టీఆర్ఎస్ నాయకులు కోటీశ్వర్ రెడ్డి, రైతులు పరిశీలించారు. గత కొన్ని రోజులు క్రితం నీటి ఒత్తిడి మూలాన సాకలిపల్లి సమీపంలో పారుతున్న డీ-8 కాల్వ తెగిపోవడంతో ఆ కాల్వ పనులను చేపడుతున్న మరమ్మత్తులను పరిశీలించారు. పనులను నాణ్యవంతంగా చేపట్టాలని మరొకసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ఏఈ వెంకటేష్ కు సూచించారు.



మరమ్మత్తు పనులను పరిశీలిస్తున్న టీఆర్ఎస్ నాయకులు కోటీశ్వర్ రెడ్డి, రైతులు

## రేషన్ బియ్యం పట్టివేత కేసులు నమోదు

**బిజినేపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతి నెల పేద ప్రజలకు 1రూపాయకే కిలో బియ్యం పంపిణి చేస్తుంటే కొద్దరు లబ్దిదారుల నుండి వాటిని పది రూపాయలకు కిలో చొప్పున కోని ఏక్కువ రేటుకు ఆమ్ముకుంటున్నారని సమాచారం తెలుసుకున్న పోలిసులు ఆదివారం తనిఖిలు నిర్వహించారు ఈ తనిఖిలో రేషన్ బియ్యం పట్టుకోని కేసులు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణఓబులురెడ్డి తెలిపారు. పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం సాయంత్రం పాలెం గ్రామంలో తనిఖిలు చేస్తుండగా రెండు ఆటోల్లో రేషన్ బియ్యం పట్టుకున్నామని గుడ్లనర్వ గ్రామానికి చెందిన రాము,ఓంప్రకాష్ ఇద్దరి ఆటోలో చెరో ఐదు క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. బియ్యంను కోళ్ల పారాలకు తీసుకుపోతున్నట్లు తెలిపారు. ఆదేవిదంగా మంగనూరు గ్రామంలోని ఎస్‌బిఐ బ్యాంక్ ముందు తనిఖి చేస్తుండా ఆదే గ్రామానికి చెందిన ఆటోలో బుడ్డయ్య, బాలస్వామి 20 క్వింటాళ్ల బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. మొత్తం 3 ఆటోలు 6 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణఓబులురెడ్డి తెలిపారు.



పట్టుబడిన రేషన్ బియ్యం ఆటోలు

## జామియా మసీదు వెనకాల మురుగు నీటిని తొలగించాలి - కమిషనర్‌కు వినతిపత్రం

**అమరచింత, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని జామియా మసీదు వెనుకభాగంలో మురుగునీటిని తొలగించాలని సోమవారం జామియా మసీదు కమిటి ఆధ్వర్యంలో కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జామియామసీదు కమి టీ అధ్యక్షులు ఆయూబ్‌ఖాన్ మాట్లాడుతూ జామియా మసీదు వెనక భాగంలో మురుగు నీరు ఉండడం వల్ల దుర్వాసన వస్తుందని మురుగు నీరు ఉండడం వల్ల విష జ్వరాలు వ్యాపిస్తున్నాయని తక్షణమే మున్సిపల్ అధికారులు నిల్వ నీటిని తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు కమిటీ సభ్యులు ఖాజహస్సన్, రఫి, తాఫిక్, ఖదీర్, మన్నాన్, కుతుబ్‌శాన్‌వాజ్‌ఖాన్, షేక్ పాషా, కరీం, రెహమాన్, సోన్, పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

## ఘనంగా గణేష్ నిమజ్జనం

**అడ్డాకుల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పూజలు చేశారు. దేవాలయం ప్రాంగణంలో మద్దూరి చంద్రమోహన్ రెడ్డి కుటుంబీకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం సాయంత్రం భజనలు, కోలాటాలు, బొడ్డెమ్మలతో వినాయకుని నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో వివిద పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.



దేవాలయంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

## పేదల ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి

### - తహసీల్దార్‌కు వినతి

**వంగూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** వంగూరు మండలంలోని కొండారెడ్డి పల్లి గ్రామ సమీపంలోని రాంనగర్‌లోని సర్వే నెం.100,103 లలోని మూడు ఎకరాల భూమిని ఇండ్ల స్థలాల కోసం భూయజమాని దగ్గర ప్రభుత్వం కొనుగోలు చేసింది. అట్టి భూమిని ప్రభుత్వం తీసుకొని 22 సంవత్సరాలు గడుస్తున్న ఆ భూమిపై 2006లో సీపీఎం ఆధ్వర్యంలో చెట్లను తొలగించి ఇండ్ల స్థలాల కొరకు చదును చేశారు. ఇట్టి భూమిని నేటికి కూడా పేదలకు పంచకుండ కాలయాపన చేస్తున్నారన్నారు. కొండారెడ్డిపల్లి గ్రామ సమీపంలో నేటికి కూడా ఇండ్ల స్థలాలు లేక ఒక్కొ ఇంట్లో 3 కుటుంబాలు జీవనం కొనసాగిస్తూ నానా ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైన అధికారులు స్పందించి పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు కేటాయించి పట్టాలు ఇవ్వాలని తహసీల్దార్ రాజునాయక్‌కు వినతి పత్రం అందించారు. శివరాములు, బాలస్వామి, కొండారెడ్డిపల్లి గ్రామస్తులు ఉన్నారు.



తహసీల్దార్ రాజునాయక్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## కాంగ్రెస్ నాయకులు ముందస్తు అరెస్టు

**శ్రీరంగాపురం,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరెస్టు అయిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బోలమోని విష్ణు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.పురుషోత్తం యాదవ్, యూత్ అధ్యక్షులు ఎం.గంగాధర్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు బోలమోని నవీన్ కుమార్, రమేష్ తదితరులు ఉన్నారు.




పోలీసు స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు

## ఎస్సీ, ఎస్టీ, బిసి అభ్యర్థులకు న్యాయం చేయాలి

### -ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**జడ్చర్ల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** ఎస్సై, కానిస్టేబుల్ నోటిఫికేషన్ నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు న్యాయం చేయాలని జడ్చ ర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ టైగర్ జంగయ్య మాదిగ మాట్లా డుతూ ఎస్సీ, ఎస్టీ, బిసిల కు సంబంధించిన ప్రత్యేక కటాఫ్ మార్కులు లేకుండా చేసిన తప్పిదాన్ని సరిచేయించి సరిదిద్దాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జడ్చర్ల సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు కొంగలి నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మిడ్జిల్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ, కానిస్టేబుల్ సెలెక్టెడ్ అభ్యర్థులు రవి, అనిల్, బి. సురేష్, యాదయ్య మాదిగ, జంగయ్య బోయ, మండ్ల స్వామి, రవి ముదిరాజ్, లింగం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అందించాలి

**కల్వకుర్తి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** టీఎస్ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అధ్యక్షతన తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఇచ్చే రూ.8500లు నెల నెల కార్మికులకు ఇవ్వడం లేదని, చాలా గ్రామాల్లో ఒకరి జీతం ఇద్దరికి పంచుతున్నారని ఆయన పేర్కొన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానంతో అధికారులు, సర్పంచ్‌లు వేధింపులకు గురి చేస్తున్నారని, గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అందించి వారిని ఆదుకోవాలన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు మహేష్, శంకర్, పెంటయ్య, వెంకటయ్య, వెంకటయ్య బాలయ్య తదితరులు ఉన్నారు.




కలెక్టరేట్ కార్యాలయానికి తరలివెళ్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

## నంచర్ల గ్రామంలో విచారణ చేపట్టిన ఫారెస్టు అధికారులు

**మహ్మదాబాద్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నంచర్ల గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామ పంచాయతీకి సంబంధించిన చింత చెట్టును నరికిన ఘటనపై సోమవారం వార్తా పత్రికలో వెలువడిన చెట్టు నరికి అమ్ముకున్నారు. అనే కథనం వార్త పత్రికలో ప్రచురించబడింది. ఇందుకు స్పందించిన ఫారెస్టు అధికారులు నంచర్ల గ్రామంలో సోమవారం విచారణ చేపట్టి ఉన్నత అధికారికి నివేదిక ఇవ్వనున్నట్లు ఫారెస్టు అధికారి తెలిపారు.



నంచర్ల గ్రామంలో విచారణ చేస్తున్న ఫారెస్టు అధికారులు

## హాస్టల్ విద్యార్థులకు బహుమతులు అందజేత

**దేవరకద్ర, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని స్థానిక సంక్షేమ హాస్టల్‌లో గతవారం రోజులుగా ఆరవ తేదీ నుండి సోమవారం వరకు హాస్టల్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు హాస్టల్‌లో ప్రతిరోజు స్వచ్ఛ కార్యక్రమాలు కొనసాగించారు. హాస్టల్‌లో పెరిగినటువంటి పిచ్చి మొక్కలు తొలగించడం, హరితహారం మొక్కల చుట్టు గడ్డిని తీసివేయడం, హాస్టల్ చుట్టు ఆవరణ శుభ్రపరచుకోవడం ఇలా విద్యార్థులు ఎన్నో స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టారు. సోమవారం చివరి రోజు కావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛ హాస్టల్‌లో ప్రోగ్రాంలో పాల్గొన్న విద్యార్థులకు హాస్టల్ వార్డెన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, హాస్టల్ వార్డెన్ పాల్గొన్నారు.



హాస్టల్ విద్యార్థులకు బహుమతులు అందజేసిన దృశ్యం

## కౌకుంట్లలో ముగిసిన చెన్నకేశవస్వామి గణేశ్ ఉత్సవాలు

**దేవరకద్ర రూరల్, సెప్టెంబరు 12:** దేవరకద్ర మండలం కౌకుంట్లలోని చెన్నకేశవస్వామి గణేశ్ ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ముగిసాయి. ఈ సందర్భంగా ప్రతిష్టించిన వినాయకుడిని నిమజ్జనం చేశారు. భారీ ఊరేగింపు మధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. దీంతో గ్రామస్థులతో చెన్నకేశవస్వామి దేవస్థానం ప్రాంతం కిటకిటలాడింది. దేవరకద్ర మండలం కౌకుంట్లలో చెన్నకేశవస్వామి గణేశ్ ఉత్సవాల ముగింపు సందర్భంగా ప్రదర్శించిన వివిధ ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్, సర్పంచ్ స్వప్నకిషన్‌రావు దంపతులతో పాటు వైస్ యంపీపీ తుమ్మల సుజాతశేఖర్‌రెడ్డి, మాజీ యంపీటీసీ అంజనేయులు, శివానందచారి, శేఖర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కౌకుంట్లలో వినాయకుడికి పూజలు చేస్తున్న ప్రజాప్రతినిధులు

## బీచుపల్లిలో వినాయక నిమజ్జనంలో అపశృతి

### - నదిలోకి జారీ యువకుడు మృతి

**ఇటిక్యాల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** 11 రోజులపాటు గణనాథునికి పూజలు చేసి బీచుపల్లి కృష్ణనదికి హైదరాబాద్ పట్టణం హబ్సిగూడ ప్రాంతానికి చెందిన కొంత మంది యువకులు వినాయక నిమజ్జనం చేసేందుకు తీసుకవచ్చారు. డీసియంలో కాలనీ వాసులు సోమవారం తెల్లవారు జామున బీచుపల్లి పుష్కర ఘాటుకు చేరుకోని గణనాథుని నిమజ్జనం చేశారు. అనంతరం కృష్ణనదిలో పుస్కర ఘాట్‌కు సమీపంలో ఉన్న పిరమిడ్ ద్యాన కేంద్రం వైపు గల పుష్కర ఘాట్ దగ్గర నదిలో స్నానానికి దిగారు వీరిలో కృష్ణ(17) యువకుడు నదిలో స్నానం చేస్తు ప్రమాదవశాత్తు వరద నీటికి ముందుకు పోగా గమనించిన స్నేహితులు కేకలు వేయడంతో జాలర్లు, స్నేహితులు యువకుడిని పట్టుకునేందుకు రంగంలోకి దిగారు. కానీ లాభం లేకపోయింది అరగంట తరువాత కృష్ణ మృతదేహాన్ని బయటకు తీసుకవచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకోని పరిశీలించారు. జరిగిన ఘటన ఆరాతీసి కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేపట్టుతున్నట్లు ఇటిక్యాల ఎస్ఐ తెలిపారు. మృతిచెందిన యువకుడు హైదరాబాద్‌లోని చైతన్య కాలెజిలో ఇంటర్‌మీడియట్ చదువుతున్నాడని మా మధ్య ఉన్న యువకునికి ఇలా జరుగుతుందని అనుకొలేదని వెంట వచ్చిన స్నేహితులు కన్నీరుమున్నిరు అయ్యారు.



మృతి చెందిన కృష్ణ

## గాయపడి చికిత్స పొందుతూ మహిళ మృతి

**ఇటిక్యాల సెప్టెంబర్12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా సమీపంలో గల నందిగోశాల ఎదురుగా రెండు రోజుల క్రితం ఆర్టీసి బస్సు బైక్ డీకొన్న ప్రమాదంలో ఇద్దరు అక్కడిక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మంజులను చికిత్స కోసం కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. రెండు రోజుల పాటు చికిత్స పొందుతూ..ఆదివారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

## తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమావేశం

### - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** ఈ నెల 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు నిర్వహించనున్న తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ ప్రజావాణి సమావేశ మందిరంలో తెలంగాణ జాతీయ సమైక్య వజ్రోత్సవాల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 16 తేదీ నుండి 18వ తేదీ వరకు నిర్వహించనున్న తెలంగాణ జాతీయ సమైక్య వజ్రోత్సవాల ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా స్థాయిలో నియోజకవర్గ స్థాయిలో 3రోజుల పాటు జరిగే వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆమె సూచించారు. ఈనెల 16వతేదీన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుండి మెడికల్ కళాశాల వరకు 15 వేల మందితో భారీ ర్యాలీ విద్యార్థులు, ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, స్కౌట్స్, వివిధ శాఖల అధికారులు, ప్రజల సమన్వయంతో భారీ ర్యాలీ నిర్వహించాలని ఆమె తెలిపారు. మార్కెటింగ్ శాఖ, మున్సిపల్, పోలీసుశాఖ, డిఆర్‌డిఓ, డిఈఓ, రెవెన్యూ శాఖల అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆమె తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు, జడ్పీటీసీ లు, ఎంపీటీసీ లు, సర్పంచులు, పంచాయితీ సెక్రటరీలు, వార్డ్ మెంబర్లు, ప్రజలు పాల్గొనాలని ఆమె తెలిపారు. 17వ తేదీన జిల్లాలో ఉన్నటువంటి ఎస్‌టి అధికారులు, సిబ్బంది, ఎస్‌టి వర్గాల ప్రజలు వనపర్తి నుండి ఎన్‌టిఆర్ స్టేడియం హైదరాబాద్ కి తరలివెళ్లాలని, ఇందుకు అవసరమైన వాహనాలను, తాగునీరు, భోజన వసతి కల్పిస్తున్నట్లు ఆమె సూచించారు. ఆర్టీసీ, పోలీసు, ట్రాన్స్‌పోర్ట్, డిసిఎస్‌ఓ శాఖల నిర్వహణ ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. 18వ తేదీన సాయంత్రం 6గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో తెలంగాణ సాస్కృతిక సారథి కళాకారులచే సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు డిఆర్‌ఓ కు, డిఈఓ కు ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, ప్రజాప్రతినిధులు, పోలీస్, రెవెన్యూ, జిల్లా అధికారులు, ప్రజలు అందరు భాగస్వాములై వజ్రోత్సత వేడుకలు విజయవంతం చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్, డి.వేణుగోపాల్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

## గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### - సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్

**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు రూ. 26 వేలు అమలు చేయాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రధాన డిమాండ్లతో సోమవారం జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో సభ నిర్వహించారు. అనంతరం ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించి జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ శాఖలు, సంస్థలు, కార్పోరేషన్లలో పని చేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులతో పాటు కాంటాక్టు అవుట్‌సోర్సింగ్, మిగతా శాఖలలో ఉన్న వారికి వేతనాలు పెంచుతూ ప్రభుత్వం జిఓ నం. 64 ప్రకారం ఉత్తర్వులు జారీ చేసింది. కాని గ్రామ పంచాయతీలో పని చేస్తున్న సిబ్బంది వేతనాల పట్ల ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ప్రభుత్వం పునరాలోచించి గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి కూడా వేతనాలు రూ. 26 వేలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. కరోనా విపత్తులో తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ప్రజారోగ్యం కాపాడుతూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పని చేసిన గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని , జిఓ నం. 51ను సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. కారోబార్ బిల్ కలెక్టర్‌కు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని, ఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని కోరారు. ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు రూ. 10 లక్షల ఎక్ స్గ్రేషియా చెల్లించాలని, 8 గంటల పనిదినాన్ని అమలు చేయాలని, ఆదివారం, పండగ సెలవులు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు, పొదిల రామయ్య, మల్లేష్, అశోక్, శివరాములు, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మహేష్, మల్లేష్, లింగస్వామి, చిట్టెమ్మ, రాములు, పార్వతమ్మ, సుల్తాన్, నరసమ్మ పాల్గొన్నారు.



కలెక్టరేట్ ముందు నిర్వహించిన ధర్నాలో మాట్లాడుతున్న దృశ్యం

## మీడియా పై దౌర్జన్యం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ కుమార్



**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం బాధ్యతయుతంగా పనిచేస్తున్న మీడియా జర్నలిస్టు పై టీఆర్ఎస్ నాయకులు దౌర్జన్యం చేస్తూ తోచివేయడం హేయమైన చర్య అని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ కుమార్ అన్నారు. గత బుధవారం వనపర్తి జిల్లా కొత్తకోట మండలం నిర్వేన్ గ్రామంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్న ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ విశ్వనాథం ప్రొటోకాల్ పాటించడం లేదని అడ్డుకోగా అతనిని పోలీసులు అదుపులోకి తీసుకుంటున్న విషయాన్ని కవర్ చేస్తున్న జర్నలిస్టు స్థానిక 10టీవీ రిపోర్టర్ చేతిలో ఉన్న మొబైల్ లాక్కొని తోసి వేసిన టీఆర్ఎస్ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే సమక్షంలో జర్నలిస్టు పై దాడి జరగడం అమానుషమైన చర్య అని ఈ దాడిని బీజేపీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. టీఆర్ఎస్ పరిపాలనలో జర్నలిస్టు లపై దాడులు పెరిగాయని, జర్నలిస్టుల అభద్రతా భావంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ లో జర్నలిస్టు లపై ఇలాంటి దాడులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏ పరిస్థితిలోనైనా వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసే జర్నలిస్ట్‌లకు బీజేపీ అండగా ఉందని ఆయన అన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణింపు

### - మెనూ ప్రమాణాలను పాటించకపోతే చర్యలు తప్పవు
### - జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ

**లింగాల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువు పట్ల ఆసక్తి కలిగి రాణిస్తారని, మెనూ ప్రమాణాలను పాటించకపోతే శాఖా పరంగా చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ అన్నారు. సోమవారం లింగాలలోని గురుకుల పాఠశాల, కళాశాల, బిసి వసతి గృహం, గిరిజన బాలికల మిని గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను, తరగతి గదులను, వంటగదిని పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని తగు సూచనలు చేశారు. మిని గురుకులంలో బాలికలకు వడ్డించే భోజనాన్ని పరిశీలించి విద్యార్థినిల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. వంట వండేటప్పుడు నిబంధనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకుని పౌష్టికమైన ఆహారాన్ని అందించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యం, విద్యపట్ల అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదువుకోవాలని మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా విద్యా ప్రమాణాలు పెంపొందించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ గీతాంజలి, ఎంపిఓ కర్ణనాయక్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వినోద్‌ఖన్నా, పిడి వెంకటేశ్వర్లు, మిని గురుకుల భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



బాలికలకు వడ్డించే భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈఓ

## పోరాట ఫలితంగా తగ్గించిన కటాఫ్ మార్కులు..

**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షల్లో అభ్యర్థులకు రిజర్వేషన్ ప్రకారం ప్రత్యేక రాయితీలో మార్కులు ఇవ్వాల్సి ఉండగా కేవలం ఓబీసీ లకు మాత్రమే కటాఫ్ ప్రకటించి ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు అన్యాయం చేసిందని దీనిపై గత పది రోజులుగా సాగిన పోరాట ఫలితంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం అసెంబ్లీలో ఎస్సీ, ఎస్టీ లకు కటాఫ్ తగ్గిస్తామని ప్రకటించడం ఇది సామాజిక సంఘాల అభ్యర్థులు నిర్వహించిన పోరాట ఫలితమేనని కటాఫ్ మార్కులు తగ్గించడం పట్ల కెవిపిఎస్ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కెవిపిఎస్ వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధం భగతన, దయ్యపు రాధాకృష్ణ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీలో సోమవారం సీఎం చేసిన ప్రకటను స్వాగతిస్తున్నామని కానీ ఎంతకు కటాఫ్ తగ్గించారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బోర్డులో రిజర్వేషన్ మూలాలను దెబ్బతీసే వ్యక్తులను పెట్టొద్దన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధ చర్య అవుతుందన్నారు. ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేయడంలో గందరగోళం సృష్టించి అభ్యర్థుల ఆత్మహత్యలకు మానసిక ఒత్తిడి కారణం అయిందని చెప్పారు. సుమారు 6లక్షల మంది అభ్యర్థులు ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షలు రాయగా నెగిటివ్ మార్కులు పెట్టడం వలకల 4లక్షల మంది ఈవెంట్స్ కు రాలేరని చెప్పారు. అభ్యర్థులు న్యాయపోరాటం ప్రజాస్వామ్య శాంతియుత పోరాటం ఫలించిందని చెప్పారు. నెగిటివ్ మార్కులు రద్దు చేయాలని తప్పులు దొర్లిన ఎస్ఐ లో 22 కానిస్టేబుల్ లో 14 మార్కులు కెవిపిఎస్ డిమాండ్ చేసింది. ధైర్యంగా పోరాడి కాపాడిన అభ్యర్థులకు సామాజిక సంఘాల నాయకులు కెవిపిఎస్ నాయకులకు ప్రత్యేక జేజేలు తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి ఐక్యత ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామా నికి చెందిన శంకర్ బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడు తున్నాడు. శంకర్ నిరుపేద కుటుంబాని చెందిన వాడు కావడంతో వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక పరిస్థితి లేక బాధపడుతున్న విషయాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి దృష్టికి స్థానిక నాయకులు తీసుకెళ్లారు. స్పందించిన ఆయన మానవతా థృక్పథం శంకర్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.25వేల ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు. సోమవారం ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు శంకర్‌ను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ నర్సింహ్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, ఫౌండేషన్ సభ్యులు ఆవ గణేష్, హసన్, గ్రామస్తులు పాలాది శివకృష్ణ, వెంకటయ్య, అశోక్, యాదయ్య, పరుశరాములు, శ్రీను, మొగులయ్య, కృష్ణయ్య, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



యువకుడికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## టీఎస్ ఎస్ఎల్‌టీఏ నూతన జిల్లా కమిటీని అభినందించిన కలెక్టర్..

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా గద్వాల కృష్ణయ్య, జె.అమర్‌నాథ్ లు ఎన్నికైన సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాషా ను కలిసి పుష్పాగుచ్ఛం ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో ఉపాధ్యాయ సమస్యల పై మాట్లాడినట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెలిపారు. అనంతరం టీఎస్ ఎస్ఎల్‌టిఎ అధ్యక్ష , ప్రధానకార్యదర్శులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వెంకటయ్య, గౌరవాధ్యక్షులు బి.గిరిరాజాచారి ఉన్నారు.



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న దృశ్యం

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### - జిల్లా ఎస్పీ ఆర్.వెంకటేశ్వర్లు

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** శాంతి భద్రత సమస్యల పరిష్కారానికి పోలీసులు పూర్తి స్థాయిలో కృషి చేయాలని, అందుకు శాఖ పరమైన సహకారం ఉంటుందని జిల్లా ఎస్పి ఆర్. వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులను తీసుకున్న సందర్భంగా ఎస్పి పోలీస్టేషన్ల అధికారులతో మాట్లాడారు. పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని అదేశించారు. భార్యకు తెలియకుండా తన భర్త రెండవ వివాహం చేసుకుని మోసం చేశాడని పిల్లలమర్రితాండాకు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేసింది. తల్లిదండ్రులు సంపాదించిన ఉమ్మడి ఆస్థిని తన వదిన కుటుంబ సభ్యులు ఆక్రమించుకోవాలని చూస్తున్నారని తనకు న్యాయం చేయాలని, పట్టణానికి చెందిన వ్యక్తి అదే విధంగా కుటుంబ కలహాలు, భూమి తగాదాల సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులతో వివిధ పోలీస్టేషన్లకు చెందిన పలువురు బాధితులకు న్యాయం చేసేందుకు చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఫిర్యాదు దారుల వినతులకు త్వరలో న్యాయం జరిగేల శాఖ పరమైన స్పందన ఉంటుందని తెలిపారు.



ఫిర్యాదులను తీసుకుటుంటున్న ఎస్పి

## వనపర్తి జిల్లా సర్వస్వం గ్రందం అందజేత

**పాన్‌గల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** తెలంగాణ సారస్వత్ పరిసత్ వారి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలోని అన్ని అంశాలకు సంబందించిన సమగ్ర సమాచారాన్ని పొందుపరుస్తూ ఏర్పరచిన వనపర్తి జిల్లా సర్వస్వం పుస్తకాన్ని సోమవారం పాన్‌గల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు కిరణ్ కుమార్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లా సర్వస్వం పుస్తకాన్ని దాదాపు 43 మంది రచయితలు జిల్లాలోని వివిధ అంశాలపై లోతైన పరిశోధన చేసి రచించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే తాను పాన్‌గల్ మియా సావ్‌కు సంబంధించిన వ్యాసాన్ని రచించినట్లు తెలిపారు. ఈ పుస్తకం ద్వారా అనేక అంశాలతో పాటు, వనపర్తి జిల్లా సమగ్ర భౌతిక స్వరూపం అర్థం చేసుకోవచ్చునని తెలిపారు. అనంతరం కిరణ్ కుమార్ ను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ బృందానికి పుస్తకాన్ని అందజేస్తున్న కిరణ్ కుమార్

## ముందస్తు అరెస్టుల అక్రమం

**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** పదోన్నతుల బదిలీలు వెంటనే చేపట్టాలని, 317 జోవో లో జరిగిన అవకతవకలను సరిచేయాలని, 13 జిల్లాలో ఆగినస్పౌజ్ కేసులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాటా కమిటీ మంగళవారం ఇచ్చిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెల్లకుండా ముందస్తు టీఎస్ యుటిఎఫ్ నాయకులను సోమవారం అదుపులోకి తీసుకోవడం టీఎస్‌యుటిఎఫ్ జిల్లా కమిటీ ఖండిస్తుంది. టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్.రవి ప్రసాద్ గౌడ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం శాంతియుతంగా వెళ్లాలనుకున్న తమను అడ్డుకొని ముందస్తుగా అరెస్టు చేయడం ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. వనపర్తి జిల్లాలోని వీపనగండ్ల, గోపాల్‌పేట, చిన్నంబావి, వనపర్తి తదితర ప్రాంతాలలో ఉపాధ్యాయులను ఈరెస్టు చేయడం అన్యాయమని వారు అన్నారు. అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.




## గ్రామీణ క్రీడా ప్రాంగాణాల స్థల పరిశీలన

### - ఎంపిడిఓ రాఘవ

**ఇటిక్యాల సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో యువతి యువకులకు క్రీడాల పట్ల ఆసక్తి పెంచేందుకు క్రీడా మైదానాలను ఏర్పాటు చేస్తుంది. అందులో భాగంగా సోమవారం ఎంపిడిఓ రాఘవ గోపాల్‌దిన్నె గ్రామంలో పాఠశాల ఎదురుగా ఉన్న క్రీడా మైదానం కోసం స్థలాన్ని సర్పంచు రాధాకృష్ణరెడ్డితో కలిసి పరిశీలించారు. అలాగే ఇటిక్యాల గురుకుల పాఠశాల ఆవరణలో క్రీడా మైదానం స్థలాన్ని ఎంపిడిఓ పరిశీలించారు. త్వరగా పనులు చేపట్టి క్రీడా మైదానాన్ని యువకులకు, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ అనిల్‌కుమార్, టిఏ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



క్రీడా మైదానానికి స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఓ రాఘవ

## ఆలయ ఛైర్మన్‌ను సన్మానించిన యువకులు



ఆలయ ఛైర్మన్‌ను సన్మానిస్తున్న యువకులు

**దేవరకద్ర, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సోమవారం స్థానిక శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో అఖండ దీపారాధన ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన దేవస్థాన ఛైర్మన్ డి. శివానంద్ ముఖ్య అతిథిగా హాజరై అఖండ దీపారాధనలో పాల్గొన్నారు. అనంతరం దేవరకద్ర యువకులు శ్రీ వీరప్పయ్య దేవస్థానం నూతన ఛైర్మన్ డి. శివానందును యువకులు అందరు కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శ్రీకాంత్, నరసింహ, భార్గవ్, సాయికిరణ్, అరుణ్, పాలక మండలి సభ్యులు, అర్చకులు నాగరాజు, నాగభూషణ్‌స్వామి, భక్తులు పాల్గొన్నారు.